గ్రంథాలయం ఎదుట ప్ల కార్డులతోని రసనతె లుపుతున్నని రుద్యోగులు

టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

- జిల్లా గ్రంథాలయం ఎదుట ప్ల కార్డులతో నిరసన

నాగర్‌కర్నూల్, మార్చి 24 : టెట్ అప్లికేషన్ ఫీజును ప్రభుత్వం తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ పరీక్ష అప్లికేషన్ ఫీజు రూ.100, గ్రూప్-1, గ్రూప్-2 అప్లికేషన్ ఫీజు రూ.200 కానీ.. టెట్ అప్లికేషన్ ఫీజు ఒక్క పేపర్‌కు రూ.1000, రెండు పేపర్లకు రూ.2వేలు, ఆన్‌లైన్ చార్జెస్‌తో మొత్తం రూ.2,500 అవుతుందన్నారు. నిరుద్యోగులకు ఇది తీవ్ర ఆర్థిక భారమన్నారు. వెంటనే టెట్ అప్లికేషన్ ఫీజును రూ.200కు తగ్గించాలని, లేనిపక్షంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నిరుద్యోగుల సత్తా చాటుతామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త సంజయ్, ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీకాంత్, కోశాధికారి శ్రీకాంత్, ప్రతాప్‌రెడ్డి, మహాలక్ష్మి, పావని, శిరీష, మాధవి, పావని, మంజుల, కవిత, సురేశ్, కుర్మయ్య, శివకాశి, శ్రీహరి, శ్రీకాంత్, కరుణాకర్,మ ల్లేశ్, శివ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ఫీజు తగ్గించాలి

అచ్చంపేట రూరల్, మార్చి 24 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ ఆన్‌లైన్ ఫీజు తగ్గించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు కొర్ర వంశీనాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో టెట్ అప్లికేషన్‌కు ఆన్‌లైన్‌లో ఫీజు రూ.400 మాత్రమేనని.. ప్రస్తుత ప్రభుత్వం ఒక పేపర్‌కు రూ.1000 పెంచిందన్నారు. వెంటనే ఫీజు తగ్గించాలని డిమాండ్ చేశారు.

రుసుం తగ్గించాలి

కల్వకుర్తి, మార్చి 24 : తెలంగాణలో నిర్వహించనున్న టెట్ పరీక్షకు రుసుంను తగ్గించాలని బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు గణేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. పరీక్షరుసుంను ఎక్కువగా పెంచడంతో బీఎడ్, డీఎడ్ అభ్యర్థులకు పెనుభారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఒక పేపర్‌కు రూ.200, ఒకటి కంటే ఎక్కువ, పేపర్ 1, పేపర్ 2 కలిపి రూ.300 మాత్రం రుసుంను నిర్ణయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో వెలువడిన నోటిఫికేషన్‌లో ఒక్కపేపర్‌కు రూ.1000, రెండు పేపర్లకు రూ.2000 రుసుం నిర్ణయించడంతో నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు భారంగా మారిన టెట్ పరీక్ష రుసుంను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

క్రీస్తును స్మరిస్తూ ర్యాలీని ర్వహిస్తున్న క్రైస్తవులు

కల్వకుర్తి, మార్చి 24 : పట్టణంలోని వార్కంటీన్ మెమోరియల్ ఎంబీ చర్చిలో మట్టల ఆదివారం పండుగను ఘనంగా నిర్వహించారు. పాస్టర్ రెవరెంట్ జేబీ రాజు ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఖర్జురపు మట్ట, ఈత మట్టలు చేతబట్టుకుని ఏసుక్రీస్తును స్మరిస్తూ పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు చేపట్టారు. పాస్టర్ రాజు మెట్ట వాఖ్య సందేశం ఇచ్చారు. సంఘ వైస్‌చైర్మన్ స్టీఫెన్‌సన్ ప్రేమ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంఘ చర్చి సభ్యులు జగదీశ్, సురేశ్‌బాబు, ఇజ్రాయిల్, జ్యోతి, పద్మ, వైడ్యూర్య, యూత్ కార్యదర్శి నందు, జాయ్ పాల్గొన్నారు.

బీఎస్పీకి మండల ఇన్‌చార్జి రాజీనామా

- బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటన

వెల్దండ, మార్చి 24 :బహుజన సమాజ్‌వాది పార్టీ మండల ఇన్‌చార్జి శంకర్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. సమకాలిన రాజకీయ సమీకరణాల దృష్ట్యా రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నాని, బహుజన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి నడవనున్నట్లు ఆయన తెలిపారు. చౌదర్‌పల్లికి చెం దిన శంకర్ 12 ఏండ్లుగా బీఎస్పీ పార్టీలో పని చేశారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	AP29BM 0608	MARUTHI SX4 MC ZDI DIESEL	2011

పై వాహనం తేది : 26-03-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
హౌస్ నెం.20-15/4/A/1, 1వ అంతస్థు, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కాంప్లెక్స్, LIC ఆఫీస్ ప్రక్కన, నాగర్‌కర్నూల్ రోడ్, అచ్చంపేట -509375. నాగర్‌కర్నూల్ జిల్లా. తెలంగాణ రాష్ట్రం. సెల్: 98483 21685

ప్రవక్త మార్గాన్ని అనుసరించాలి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 24 : ప్రవక్తచూపిన మార్గాన్ని అనుసరించాలని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఆదివారం ఇఫ్తార్ విందుకు ఓవైసీతోపాటు ఒబేదుల్లా కొత్వాల్, ఎమ్మెల్యే యెన్నం హాజరయ్యారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, KHAJA MAINODDIN, S/o GUL MOHAMMED, R/o: 5-80, Subash Nagar, Kalwakurty, Nagarkurool - 509324, Changed My Name as MOHAMMED KHAJA MOINUDDIN
NT-MBNR

CHANGE OF NAME
★ I, KHAJA MYNADDIN, S/o: GUL MOHAMMED, R/o: 5-80, Subash Nagar, Kalwakurty, Nagarkurool - 509324, Changed My Name as MOHAMMED KHAJA MOINUDDIN
NT-MBNR

CHANGE OF NAME
★ I, MD KHAJA MYNADDIN, S/o: GUL MOHAMMED, R/o: 5-80, Subash Nagar, Kalwakurty, Nagarkurool - 509324, Changed My Name as MOHAMMED KHAJA MOINUDDIN
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

నిధులున్నా.. నిలిచిన పనులు

వాగుపైఅస ంపూర్తిగా ఉన్న వంతెన నిర్మాణ పనులు

- నత్తనడకన నాగులపల్లి-ముత్తిరెడ్డిపల్లి బ్రిడ్జి నిర్మాణం
- బీఆర్ఎస్ హయాంలో నిధుల మంజూరు
- పిల్లర్లు పోసి వదిలేసిన కాంట్రాక్టర్
- ఈ ఎండాకాలంలోనే పూర్తి చేయాలి : రైతులు

కోడేరు, మార్చి 24 : వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరై ఏడాది కావస్తున్నా పనులు మాత్రం పూర్తి కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని నాగులపల్లి-ముత్తిరెడ్డిపల్లి గ్రామాల మధ్యనున్న వాగుపై వంతెన కోసం కేసీఆర్ సర్కారు గతేడాది రూ.2.10కోట్లు మంజూరు చేసింది. పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ వాగుకు అడ్డంగా పిల్లర్లు వేసి వదిలేశాడు. పనులు అసంపూర్తిగా ఉండటంతో వాగు దాటడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. నాగులపల్లి రైతులు తమ పొలాలకు వెళ్లాలంటే ఈ వాగును దాటాల్సిందే. అయితే ఏడాది కాలంగా పనులు పూర్తి చేయకపోవడంతో వచ్చే వానకాలంలో కూడా ఇబ్బందులు తప్పేటట్లు లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెన పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ ఏఈ కృష్ణను వివరణ కోరగా పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించామన్నారు.

పనులను పూర్తి చేయించాలి

మండలంలోని నాగులపల్లి-ముత్తిరెడ్డిపల్లి గ్రామాల మధ్యనున్న వాగుపై చేపట్టిన వంతెన నిర్మాణ పనులను అధికారులు వెంటనే పూర్తి చేయించాలి. ఏడాది పూర్తి కావస్తున్నా పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. వానకాలం వస్తే పనులు చేయడానికి వీలు ఉండదు. వేసవికాలం అయిపోకముందే పనులు పూర్తి చేస్తే బాగుంటుంది.

- మండ్ల సైదులు, నాగులపల్లి

వర్షాలు పడితే ఇబ్బందే..

వచ్చే వానకాలంలో వర్షాలు కురిస్తే పనులు పూర్తి చేయడానికి ఇబ్బందులు ఎదురవుతాయి. సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకొని ఆగిపోయిన పనులను పూర్తిచేయించాలి. వాగుపై పిల్లర్లు పోసి వదిలేశారు. వానలొస్తే నీళ్లన్నీ వాగు వెంట పరుగులు తీస్తాయి. దీంతో పొలాలకు వెళ్లటానికి ఇబ్బందులు తప్పవు. అధికారులు వెంటనే స్పందించి పనులను పునరుద్ధరించాలి.

- అంజన్‌గౌడ్ ,మాజీ సర్పంచ్, ముత్తిరెడ్డిపల్లి

వట్టెంవె ంకన్నకుఎ దుర్కోళ్లు

బిజినేపల్లి, మార్చి 24 : మండలంలోని వట్టెం వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం స్వామివారి ఎదుర్కోళ్లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమాలు, సేవాకాలం, బాలభోగం నివేదన, పూర్ణాహుతి, బలిప్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలకు నవ కలశ స్నాపన, తిరుమంజనం, అలంకారం, సాయమారాధన కార్యక్రమాలు చేశారు. అదేవిధంగా గ్రామంలో స్వయంభూ నారదగిరి లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎదుర్కోళ్లు, గరుడ వాహన, పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చంద్రారెడ్డి, భాస్కరాచారి, శ్రీను, రత్నయ్య, సీతారామయ్య పాల్గొన్నారు.

అభిషేకంచేస్తున్న అర్చకులు

ఉత్సవాలుని ర్వహిస్తున్నఅర్చకులు

పద్మశాలీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

కల్వకుర్తి రూరల్, మార్చి 24 : హైదరాబాద్‌లోని నారాయణగూడలో మంగళవారం అఖిల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పద్మశాలీ సమావేశాన్ని విజయవంతం చేయాలని కల్వకుర్తి పద్మశాలీ సంఘం అధ్యక్షుడు నాగుల వెంకటేశ్వర్లు ఆదివారం కోరారు. రాష్ట్రస్థాయి సమావేశానికి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామితో పాటు పలువురు హాజరవుతున్నారన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

తిమ్మాజిపేట, మార్చి 24 : మండలంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేందర్‌రెడ్డి హెచ్చరించారు. ఇసుక అవసరం ఉన్న వారు అధికారులతో అనుమతి తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అనుమతులు లేకుండా బెల్ట్ దుకాణాలు ఏర్పాటు చేసి, మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం నిల్వలు ఇంట్లో, దుకాణాల్లో ఉంచరాదన్నారు. ఎన్నికల నేపథ్యంలో అందరూ సహకరించాలని కోరారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

బిజినేపల్లి, మార్చి 24 : ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని గంగారంలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన చలపతి(40) ఆరు నెలల కిందట గంగారానికి వచ్చాడు. ఈక్రమంలో గ్రామానికి చెందిన ఆంజనేయులు వద్ద రాయికొట్టే పని చేస్తూ జీవిస్తుండేవాడు. కాగా ఈనెల 20వ తేదీ నుంచి పనికి వెళ్లడం లేదు. ఈక్రమంలో స్థానిక చెరువులో ఆదివారం చలపతి శవాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఘటనపై ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

పెద్దకొత్తపల్లి, మార్చి 24: మండలంలోని ముష్టిపల్లికి చెందిన జంపయ్య ఇటీవల అనారోగ్యానికి గురై దవాఖానలో చికిత్స పొందాడు. కాగా వైద్య ఖర్చుల కోసం దరఖాస్తు చేసుకోగా అతడికి రూ.36,500మంజూరయ్యాయి. అందుకు సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి నాయకులు ఆదివారం అందజేశారు.

చెక్కుఅం దజేస్తున్న నాయకులు

ఇస్లామిక్ టెస్టు విజయవంతం

ఇస్లామిక్ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

అచ్చంపేట రూరల్, మార్చి 24 : పట్టణంలోని మిన్ జానిబ్ జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఇస్లామిక్ టెస్టు విజయవంతమైనట్లు జామా మసీద్ ఇమాం హఫీజ్ మహమ్మద్ గౌస్ తెలిపారు. 195 మంది ముస్లిం విద్యార్థులు టెస్టులో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అక్బర్‌సాబ్, ఇన్విజిలేటర్ కాసీం సాబ్, అజ్మత్ సాబ్, ఖాలిక్ సాబ్, మన్సూర్ ఖాన్, గిలిమిసాబ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీపురంలో అధ్యయనోత్సవాలు

శ్రీపురంలో పల్లకీసేవని ర్వహిస్తున్నఅర్చకులు

నాగర్‌కర్నూల్, మార్చి 24 : మండలంలోని శ్రీపురం రంగనాయకస్వామి ఆలయంలో వార్షిక అధ్యయన ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. చివరి రోజున స్వామివారి పరమపద ఉత్సవం, పల్లకీసేవ పూజలు నిర్వహించారు. వేడుకల్లో ధర్మకర్త రంగాచార్యులు, మురళీధరాచార్యులు, అర్చకులు వినోదాచార్యులు, ఆలయకమిటీ సభ్యులు నర్సింహారెడ్డి, వరదయ్య, చంద్రనారాయణ, మాధవరెడ్డి, గోపీనాథ్, మల్లికార్జున్, నిరంజన్ పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ

కొల్లాపూర్, మార్చి 24 : ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఆదివారం పెంట్లవెల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది కొల్లాపూర్‌లో ర్యాలీ నిర్వహించారు. టీబీ అంతం.. మన పంతం, టీబీ పరీక్షలు చేయించుకొని మందులు వాడండి అంటూ వైద్య సిబ్బంది నినాదాలు చేశారు. ర్యాలీలో డాక్టర్ ఇర్ఫాన్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామ్మోహన్, హెల్త్ సూపర్‌వైజర్ రమేశ్, టీబీ సూపర్‌వైజర్ ముక్తర్, తౌకీర్, హెల్త్ అసిస్టెంట్ దివాకర్, ప్రభాకర్, ఉమాపతిరెడ్డి, ఏఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

వైభవంగా మంత్రాలమ్మ పూజోత్సవం

మంత్రాలమ్మ దర్శనం కోసం క్యూలో వేచియున్న భక్తులు

కోడేరు, మార్చి 24 : మండలంలోని జనుంపల్లి శివారులో వెలిసిన మంత్రాలమ్మ జాతర నెలపూజోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో చివరి ఘట్టమైన నెలపూజల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పొట్టేళ్లు, కోళ్లు, బొట్టూబోనాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కవిత, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు, నాయకులు మహిపాల్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ వైస్‌చైర్మన్ కురుమయ్య, ఆలయకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోనాలతో ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

నిత్యాన్నదానానికి శాశ్వత విరాళం

శ్రీశైలంచ మార్చి 24 : భక్తుల కోసం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన ప థకానికి సికింద్రాబాద్‌కు చెందిన బొమ్మ కా వ్యశ్రీ రూ.లక్ష విరాళాన్ని ఇచ్చారు. ఆదివారం పర్యవేక్షకురాలు హిమబిందుకు చెక్కు రూపం లో విరాళాన్ని అందించగా దాతలకు స్వామి, అమ్మవార్ల దర్శనాన్ని కల్పించి పూజలు చేయించారు. అనంతరం శేషవస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు, జ్ఞాపిక పత్రాన్ని అందజేశారు.

విరాళం ఇస్తున్న దాతలు

మన్యంకొండలో ప్రత్యేక పూజలు

శేషవాహనసేవ నిర్వహిస్తున్న ధర్మకర్త మధుసూదన్, అర్చకులు

పట్టుచీర, సారె సమర్పిస్తున్న పద్మశాలీ సంఘ మహిళలు

పాలమూరు, మార్చి 24 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి, అలువేలు అమ్మవారి బ్రహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. సాయంత్రం అమ్మవారికి శేషవాహన సేవ మంగళవాయిద్యాల మధ్య వేద పండితులతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టుచీర, సారే సమర్పణ..

పద్మాశాలీ సంఘం ఆధ్వర్యంలో మన్యంకొండ అలువేలు అమ్మవారికి ఆదివారం కల్యాణం సందర్భంగా ప ట్టుచీర, సారె, ఒడిబియ్యం అందించారు. జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ నుంచి అశోక్‌టాకీస్ చౌరస్తా వర కు శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సం ఘం జిల్లా అధ్యక్షుడు అనంతరాములు, శంకర్, పాల్గొన్నారు.